RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -243 పేజీలు - 08 వెల - 04/- శనివారం 5 జూలై 2025

# రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

## రెవెన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు



**ప్రతి పేదవాడికి నివాస స్థలం**

**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**

**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**

**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**

**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

అమరావతి,**జూలై 4ఆంధ్రప్రగతి**
వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.
హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.మిగతాది 2లో...

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం



**ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్**

**శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



- జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం
- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

ఒంగోలు,**జూలై 4ఆంధ్రప్రగతి**
గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మిగతాది 2లో...

# ‘నైపుణ్యం’ పోర్టల్

## ఉద్యోగాల కల్పనకు మిషన్‌మోడ్

**రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు**

**సెప్టెంబర్ 1 నాటికి ‘నైపుణ్యం’ పోర్టల్ ప్రారంభించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం**

**ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ**

**ఐటీఐల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్ల నిధులు కేటాయింపు**

**విదేశీ ఉద్యోగాల కోసం దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని సూచన**

**పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ తయారయ్యేలా ఏర్పాట్లు**





అమరావతి**జూలై 4ఆంధ్రప్రగతి**
రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్ ఫామ్ ‘నైపుణ్యం పోర్టల్’ను సెప్టెంబర్ లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.



# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

**ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ**

**గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్**

**వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య**

**సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ**

అమరావతి,**జూలై 4ఆంధ్రప్రగతి** ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**

హైదరాబాద్,**జూలై 4ఆంధ్రప్రగతి** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?

**హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ**

**ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

**మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ**

హైదరాబాద్,**జూలై 4ఆంధ్రప్రగతి**
దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారుఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.మిగతాది 2లో...



# మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

**ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం**


2లో

# చదువంటే కేవలం డిగ్రీలు కాదు

**నైపుణ్యాలపై దృష్టి సారించి సాగండి**

**కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్**



2లో

# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చన్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిష్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్
అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన



హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పది అంశాలు పరిగణలోకి తీసుకొని జీవోఎం అనేక మీటింగ్‌లు తీసుకున్నామని.. అక్టోబర్ 2 నాటికి ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు లక్షల 63 వేల గ్రీవెన్స్‌లు వస్తే దానిలో 3 లక్షల 90 వేలకు పైగా పరిష్కరించామన్నారు. అభ్యంతరం లేని భూములు విషయంలో జీవో 30 ద్వారా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న అర్జీలకు చాలా వరకూ పరిష్కరించామని వెల్లడించారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను ఒక ఆర్థిక వనరుగా చూశారని విమర్శించారు. మద్యం తరహాలోనే ఇక్కడి నుంచి వారు, వారు అనునాయులు బాగుపడేలా చేసుకున్నారని మండిపడ్డారు.

నెల 9న జరగబోయే కేబినెట్ సమావేశంలో నాలా రద్దు విషయంలో చర్యలు తీసుకుంటామని.. లేని పక్షంలో ఆ తరువాత కేబినెట్‌లో అయినా తెస్తామన్నారు. సర్వే, రిజిష్ట్రేషన్, రెవెన్యూలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ తీసుకువచ్చి తప్పుడు రిజిష్ట్రేషన్లు జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. దీన్ని వచ్చే కేబినెట్‌లో తీసుకువచ్చి అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈరోజు డిపార్టమెంట్‌లో పోస్టుల గురించి మాట్లాడామన్నారు. అన్ని విషయాలపై చర్చించామన్నారు. సర్వేయర్లను రేషనలైజేషన్ చేస్తున్నారని... అయితే రీసర్వే జరిగే చోట సర్వేయర్లను మార్చేది లేదని తేల్చిచెప్పారు. మేము క్వ్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తాకాలే కాదు ఆధార్‌తో కూడా కలుపుతున్నాం. తెలంగాణలో ధరణి పోర్టల్‌కు ఇక్కడ రెవెన్యూ పని తీరుకు చాలా తేడా ఉంది. మేము ఏం చేసినా పారదర్శకంగా చేస్తున్నాం. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద జీవో నెంబర్ 84 ప్రకారం 50 శాతం ఫీజు కట్టారు. రెండేళ్లుగా రెగ్యూలరైజ్ చేసేందుకు ఎదురు చూస్తున్నారు. ఇలాంటి కేసులు విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖలలో 354 ఉన్నాయి. వాటిపై ఈ నెల 9న జరిగే జీవోఎంలో చర్చించి ముందుకు వెళతాం. పరిష్కారం చూపి న్యాయం చేసేస్తాం' అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రకాశం జిల్లాలో 1290 కోట్లతో

# తాగునీటి ప్రాజెక్ట్



(మొదటి పేజీ తరువాయి)

అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్ల ఇవ్వడం అన్నది రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం అని వివరించారు.

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే పక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మోదీ ఏం చేశారు?

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు. మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు.గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.

# పీ-4 అమలులో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

## అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు -జిల్లాల కలెక్టర్లతో వీడియ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**అమరావతి,జూలై 4ఆంధ్రప్రగతి**

పీ-4 అమలులో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుంది. అందులో భాగంగా పీ 4 భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 పథకం సమర్థవంతంగా అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయించారు. పీ -4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటు-కు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ కమిటీ-ల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఇక పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటు-ంబాలు, లక్ష మంది మార్గదర్శకులను గుర్తించేలా లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అదే విధంగా పీ-4 పథకం అమలుపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్లారు. పీ-4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని.. ఇది సంక్షేమానికి అదనమని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీ-4 పథకంపై ప్రజల్లోని అపోహలను తొలగించాలని వారికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం.. నిరంతర గైడెన్స్ ఇవ్వడమనేది మార్గదర్శకులు బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోజు జరిగిన స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం కావడంతో... మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, మండల
స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇక జూమ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

(మొదటి పేజీ తరువాయి)

“ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను” అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ‘నైపుణ్యం’ పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్ ను ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించారు. ఇందులో 90 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 1 నాటికి నైపుణ్యం పోర్టల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నైపుణ్యం పోర్టల్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్ లో ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్ గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా పోర్టల్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే స్కిల్ అసెస్ మెంట్, అన్ని కంపెనీల్లోని ఖాళీగా ఉన్న ఉద్యోగాల అవకాశాలను యువతకు తెలియజేసి తగిన నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర సమాచార సేకరణకు వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని క్లస్టర్ల వారీగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అంశంపై అధికారులు మంత్రికి వివరించారు.ఇటీవల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు కేటాయించడం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఓమ్ క్యాప్ విభాగంపైనా సమావేశంలో చర్చించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# చదువంటే కేవలం డిగ్రీలు కాదు

## నైపుణ్యాలపై దృష్టి సారించి సాగండి

## కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్



**కాకినాడ,జూలై 4ఆంధ్రప్రగతి:** చదువంటే డిగ్రీలు, బట్టీ పట్టడం, 100 కి 100 మార్కులు సాధించడం కాదని ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తయింది అంటే ఇంతటితో విద్య పూర్తయినట్లు- కాదని.. ఇదే మీ కలలను సాకారం చేసుకునేందుకు ఆరంభమని చెప్పారు. యువత ధైర్యంగా, విభిన్నంగా ఆలోచించాలని.. సమస్యలను ఎదుర్కొని విజయబావుటా ఎగరేయాలని సూచించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆయన అవార్డులు, గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సరికొత్త బోధనా పద్ధతులతో డిజిటల్ ప్లాట్ ఫాంను ఏర్పాటు- చేయాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాదే.
క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటి, ఇ-మొబిలిటీ- వంటి సాంకేతికతను మరింత ముందుకు తీసుకువెళ్లాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2026 నాటికి దేశంలోనే మొట్ట మొదటి పూర్తిస్థాయి స్టాక్ క్వాంటమ్ వ్యాలీని స్థాపించనుంది. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు- ద్వారా అమరావతిలో ఆవిష్కరణలు, ఉన్నతస్థాయి ఉపాధి, పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించేందుకు అవకాశం లభిస్తుంది. సాఫ్ట్ స్కిల్స్, వ్యవస్థాపకత, పరిశ్రమలతో అనుసంధానమై సిలబస్ ను రూపొందించడం ద్వారా పట్టభద్రులు సవాళ్లను ఎదుర్కొనేలా తయారుచేయవచ్చని అన్నారు.ఈ సందర్భంగా అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రమణ్యానికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వర్సిటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మంది విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. గ్రాడ్యుయేషన్ జీవితంలో ఒక మంచి చాప్టర్. ఇది ముగింపు కాదు. మీ కలల సాకారం చేసుకోవడానికి ఆరంభం. యూనివర్సిటీలు -టె-క్నాలజీపై ఫోకస్ పెట్టాలి. అమరావతి కేంద్రంగా క్వాంటం వ్యాలీ రాబోతోంది. అమరావతి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

# మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ,: భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 5 జూలై 2025

## మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పట్ల అసంభ్యకరంగా ప్రవర్తిస్తున్న
# ఎస్ ఓ కేజీ రెడ్డి నీ అరెస్టు చేయాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 04:** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పై అసభ్యకరంగా మాట్లాడుతూ ఉన్న ఎస్ ఓ కేజేరెడ్డి వెంటనే కాంట్రాక్టర్లు విధుల్లో నుంచి తొలగించే ఎం వో యు ప్రకారం వేతనం 18,500 ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పైన అసభ్య పదజాలంతో మాటల్లో చెప్పలేని విధంగా మహిళా సెక్యూరిటీ గార్డులను వేధిస్తున్న ఎస్ ఓ కేజీరెడ్డిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని వేతనం పెంచమని అడుగుతుంటే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తీసేస్తాము మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తున్న కేజీరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని నీకు చేతనైతే ఎం ఓ యు లో పొందుపరిచిన బెనిఫిట్స్ అన్ని సెక్యూరిటీ గార్డ్స్ కు ఇవ్వాలని అలాకాకుండా బెదిరింపులకు పాల్పడితే సిఐటియు చూస్తూ ఊరుకోదని అన్నారు. భవిష్యత్తులో ప్రజాసంఘాలను వివిధ రాజకీయ పార్టీలను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. స్థానిక నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ వెంటనే జోక్యం చేసుకొని ఎస్ ఓ కేజీ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగన్న, చెన్నయ్య, లక్ష్మీ, చంద్రకళ, నరేష్, కేసీ చెన్నయ్య, నరసింహారాజు, జయరాజు, పద్మ తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా కోడెదూడలు
# ఇవ్వడం అభినందనీయం.
### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 04:** దేశానికి అన్నం పెట్టే రైతులకు ఉచితంగా కోడెదూడలు ఇవ్వడం అభినందనీయమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో శుక్రవారం శ్రీ కృష్ణ గోశాల సోసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు 12 ఎద్దులు ( కోడెలను) నిరుపేద రైతులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. శ్రీ కృష్ణ గోశాల సోసైటీ వారు విలువైన కోడెదూడలు దానం చేయడం మంచి నిర్ణయం అన్నారు. గోశాలలో ఆవులకు పూజలు చేసి రైతులతో సమావేశమైయ్యారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు
# 127వ జయంతి వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 04:** తెలుగుజాతి పౌరుష ప్రతీక, స్వాతంత్ర్య సంగ్రామం విప్లవ జ్యోతి, బ్రిటిష్ మహా సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని నేడు పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో రుద్రవరంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్లో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం కార్యదర్శి మరియు స్కూల్ కరస్పాండెంట్ బి జబ్బార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రుద్రవరం మండలం విద్యాశాఖ అధికారి పి వీర రాఘవయ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి చైతన్య స్కూల్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల అర్పించి స్కూల్ నుండి విద్యార్థులు జాతీయ పతాకాలు తో అల్లూరి సీతారామరాజు చిత్రపటంతో ర్యాలీగా శివాలయం వీధి మీదుగా అమ్మవారి శాల సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారం భారత్ మాతాకీ జై, వందేమాతరం, విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కి జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి అల్లూరు సీతారామరాజుకి ఘనమైన నివాళి అర్పించారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 04:** నంద్యాల మండలంలోని కొత్తపల్లి మజార గ్రామమైన అబాండం తాండ (సుగాలి మెట్ట) నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్ " అన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్, ఎమ్మార్వో , ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ, రాజేష్ , గోవింద నాయుడు, మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్, విజయ్ నాయక్, కార్తీక్ నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సివో లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకుంటామన్న
# అధికారుల హామీ మేరకు సిఆర్పిల నిరసన విరమణ

### వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే మళ్లీ ఉద్యమబాట : ఏపీ మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం ప్రకటన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 04:** సిఆర్పిలమంతా కలిసి ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నామని ఏ ఒక్కరి పైన దాడి జరిగిందనో వేధింపులకు గురయ్యారని కాదు పోరాటం ఇలాంటి ఘటనలు మరొక్క సిఆర్పి పై జరగకూడదని ఐక్యంగా కలిసి పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అందుకే సిఆర్పిలమంతా కలిసి పనులను నిలిపివేసి గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్డుపైకి వచ్చి పోరాటాన్ని చేస్తున్నామని ప్రజలు గమనించాలని మద్దతుగా నిలబడాలని,సిఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి.ఓ. లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని అధికారుల,రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా 3వ రోజు నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్,జిల్లా నాయకులు పి. వెంకటలింగం, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి లతోపాటు సిఆర్పీలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర్ణ, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 100 మంది సిఆర్పిలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి



హైమావతి,యూనియన్ నాయకురాలు ప్రసన్నకుమారి లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ.లక్ష్మి కుమారి 30వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే సిఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మి కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని, మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందర్భంలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగింది. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరుతున్న గత 15 రోజుల నుండి అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నేడు పై అధికారుల సూచన మేరకు వారం రోజుల్లో కచ్చితంగా సి ఓ లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయడంతో సిఆర్పిలంతా ఆత్మగౌరవంగా చేసిన పోరాటం విజయం సాధించిందని ఈ విజయానికి కారకులైన సిఆర్పిల అందరికీ ఏపీ మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం సిఐటియు గా ధన్యవాదాలు తెలియజేస్తూ అధికారులు చెప్పినట్లుగా చర్యలు వారం రోజుల్లో తీసుకోకపోతే మళ్లీ ఉద్యమం బాట తప్పదని అందరూ ఐక్యంగా ఉంటే ఏ సమస్యను అయినా సాధించుకోవచ్చని ఈ విజయం ఒక ఉదాహరణగా చెప్పుకుని విధులలోకి వెళ్తున్నామని హర్షద్వానాలతో నిరసనను విరమించడం జరిగింది.

## రాత్రి వేళలో నంద్యాల పట్టణ కేంద్రంలో
# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం.**

**సమయపాలన పాటించని వ్యాపార సముదాయాలు, బార్లు/వైన్ షాపులపై చర్యలు తీసుకుంటాం.**

**రాత్రి వేళలో అనవసరంగా తిరిగే ఆకతాయిలపై చర్యలు. -ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 04:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి వేళ మోటార్ సైకిల్ పై ప్రయాణించి రాత్రివేళ గస్తీని పర్యవేక్షించి సమయపాలన పాటించని మరియు అనుమానం ఉన్న వ్యాపార సముదాయాలు, బార్లు/వైన్ షాపులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో లిశ్రీనివాస్ సెంటర్,గాంధీ చౌక్,బంగారు అంగళ్ళ వీధి, హరిజన పేట పెద్ద బండ, బాలాజీ కాంప్లెక్స్, ఆర్టీసీ బస్టాండ్, విక్టోరియా రీడింగ్ రూమ్, బైరమల్ వీధి మొదలకు ప్రాంతాల్లోరెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లిమున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, ఎస్బిఐ కాలనీ, చిన్న చెరువు కట్ట, సింగ్ కాలనీ, టేక్కే, రెవిన్యూ క్వార్టర్స్ మొదలగు ప్రాంతాలలోమూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దేవ నగర్, విసి కాలనీ, ఎస్ పి జి గ్రౌండ్, చామకాలువ, ఎమ్మెస్ నగర్, రైల్వే స్టేషన్, మూల సగరం,బొమ్మల సత్రం తదితర ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాత్రి వేళలో నంద్యాల పట్టణ కేంద్రంలోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి,షాప్ లను మూసివేయించడం, అర్ధరాత్రి తిరుగుతున్న ఆకతాయిలను ప్రశ్నిస్తూ, ఈ వేళలో తిరగడానికి గల కారణాలు, అనవసరంగా తిరిగే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి పూట నేర నియంత్రణలో భాగంగా అనుమానం ఉన్న ఉన్న షాపులలో తనిఖీలు నిర్వహించడం,సమయపాలన పాటించని వ్యాపార సముదాయాలు, బార్లు మరియు వైన్





షాపుల తనిఖీలు చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని, సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పట్టణ శివారు ప్రాంతాలలో పర్యటించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు మరియు రాత్రివేళ మద్యం సేవించి అనవసరంగా తిరిగే ఆకతాయిలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

అసాంఘీక కార్యకలాపాలు, గంజాయి అక్రమ మద్యం, పిడిఎస్ రైస్ ఇసుక మరియు ఇతర చట్ట వ్యతిరేక అక్రమ రవాణాను అరికట్టుట కొరకు వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాత్రివేళ గస్తీ నిర్వహించే సిబ్బంది మరియు పోలీస్ అధికారులతో మాట్లాడుతూ రాత్రి వేళలో అనుమానితులను తప్పక ప్రశ్నించాలని,వారి చిరునామా, పూర్తి వివరాలు రికార్డు చేయాలని ఆదేశాలు.రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి దొంగతనాలు అల్లర్లు జరగకుండా చూసుకోవాలి.

గస్తీ సమయంలో తాళాలు వేసిన ఇళ్ళు, రైల్వే స్టేషన్, బస్టాప్ లు, ఆలయాలు, బ్యాంక్లు, ఎ.టి.యంలు, అన్ని ముఖ్యమైన కూడళ్ళలో మరియు నిర్మానుష్యమైన ప్రదేశాలు, నేర చరిత్ర గలిగిన పాత నేరస్తులు, రౌడీలు, సస్పెక్ట్ లపై నిఘా ఉంచాలి.

ఎప్పటికప్పుడు జిల్లా సమాచారాన్ని అలెర్టింగ్ అధికారికి వివరిస్తూ తదనుగుణంగా సూచనలు స్వీకరించాలి.రాత్రి గస్తీ వేళలో ప్రయాణించే మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఏమైనా రక్షణ సహాయం అవసరమైతే భరోసా కల్పిస్తూ, తోడ్పాటును అందించాలి. వాహనాలకి ఉన్న పోలీస్ సైరన్ లను మోగించుకుంటూ బీట్స్ తిరగాలని, ప్రతి బీట్ సిబ్బంది వద్ద విజిల్ కార్డ్, టార్చ్ లైట్ తప్పక ఉండాలని ఆదేశాలు.రాత్రి పూట గస్తీ నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆదేశాలు.

## సాయుధ బలగల అడిషనల్ ఎస్పీ చంద్రబాబుకు

# ఆత్మీయ వీడ్కోలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**విధి నిర్వహణలో నంద్యాల జిల్లా పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరువలేను... అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు.**










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 04:** నంద్యాల జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీగా జి. చంద్రబాబు సుమారు రెండు సంవత్సరాల ఏడు నెలలు జిల్లాకు సేవలు అందించి ఏపీ జెన్కో విజయవాడకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశం నందు బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు ని జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, నంద్యాల టౌన్ లోని ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ అధికారులు వారి సిబ్బంది పూలమాలలో పుష్పగుచ్ఛములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సాయుధ బలగాలకు అడిషనల్ ఎస్పీగా ఉన్న జి.చంద్రబాబు బదిలీపై వెళ్లడం కొంత బాధ కలిగిస్తున్నప్పటికీ కుటుంబానికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. 1991 ఆర్ఎస్ఐ గా రిక్రూట్మెంట్ అయినప్పటి నుండి ఎస్ పి ఎఫ్, స్టేట్ ఇంటెలిజెన్స్ గ్రేహౌండ్స్, విజయవాడ సిటీ ఏ ఆర్ డి ఎస్ పి శ్రీకాకుళం, హెూంగార్డ్ డిఎస్పీగా విధులు నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొంది 2022 జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీగా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు తనకు అప్పగించిన బాధ్యతలను నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. జిల్లాలో ఏఆర్ సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ అన్ని పండుగల బందోబస్తు విధులు మరియు వీఐపీ బందోబస్తులలో జిల్లాలోని ఫ్యాక్షన్ పికెట్ లలో సిబ్బంది కొరత లేకుండా చక్కగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ చంద్రబాబు తో పాటు నేను కూడా చాలా సందర్భాల్లో కలిసి పనిచేయడం జరిగిందని అధికారులు తనకు అప్పగించిన బాధ్యతల నుండి ఏనాడు వెనకంజ వేయలేదని, నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసే అధికారిగా మంచి పేరు అధికారుల నుండి సంపాదించుకోవడం జరిగిందని, చంద్రబాబు గారితో పనిచేసిన అనుభవాలను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు గుర్తుచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద జావళి ఆల్ఫోన్స్ , ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ కుమార్ గారు, నంద్యాల టౌన్ ఇన్స్పెక్టర్లు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ అధికారులు రిజర్వు ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా.

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 04:** పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయానిది ఎంతో భరోసా ఇస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణం ఎంపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కు భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన సోముల నిర్మలమ్మ అను భాధితురాలుకు రూ. 100000 లక్ష ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను ఎంపీ అందించారు.

# ప్రజల వద్దకే రేషన్ బియ్యం.

### సర్పంచ్ అస్లాం భాష.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 04:** ప్రజల వద్దకే వెల్లి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆర్ఎస్ గాజులపల్లె గ్రామ సర్పంచ్ షేక్ అస్లాం భాషా పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎం సి ఫారం నందు డీలర్ బాబు ఆధ్వర్యంలో రేషన్ పంపిణి చేశారు. సర్పంచ్ అస్లాం భాష మాట్లాడుతూ.. ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో రేషన్ డీలర్ షాప్ ఉందని, ఎం సి ఫారం గ్రామం నుంచి రాను పోను నాలుగు కిలోమీటర్ల దూరం రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ అస్లాం భాషా, ట్రాక్టర్ ద్వారా రేషన్ బియ్యాన్ని ప్రతి ఇంటికి వద్దకు వెళ్ళి, పంపిణీ చేసి మానవతాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని

# స్వయంగా తిని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 04:** నంద్యాల నియోజకవర్గంలో అబండాం తాండ సుగాలి మెట్ట వద్ద గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించి విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారందరితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం తరపున అందిస్తున్న తల్లికి వందనం పథకం నిధులు తమ తల్లుల ఖాతాలో జమ అయ్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు మరియు ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులు పుస్తకాలు డ్రెస్సుల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా వారి చదవు ఎలా సాగుతుందని టీచర్లతో అడిగి తెలుసుకొని విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ వారికి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద గిరిజన విద్యార్థులు చదుకునే ఈ స్కూల్ నందు మధ్యాహ్న పథకం క్రింద పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అన్నం పప్పుతో పాటు అందించాల్సిన గుడ్డు మరియు చిక్కి అందించకపోవడంతో విద్యాశాఖ అధికారులకు వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశాలు జారిచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డుమావత్ స్వామి నాయక్, ఎమ్మార్వో , ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, కొట్టాల శివ నాగిరెడ్డి, నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్, ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ, రాజేష్ , గోవింద నాయుడు, మండ్ల గుర్రప్ప, కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్, విజయ్ నాయక్, కార్తీక్ నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టంగుటూరి శీనయ్యను పరామర్శించిన మంత్రి దంపతులు.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 04:** గత కొంతకాలంగా తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ శాఖ జిల్లా అధ్యక్షులు, మరియు ప్రపంచ మహాసభ ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్యను నేడు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఇందిరమ్మ దంపతులు.బనగానపల్లి పట్టణంలో స్థానిక కరెంట్ ఆఫీస్ ప్రాంతంలోని ఆయన నివాసంలో టంగుటూరి శీనయ్యను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి దంపతులు,శీనయ్య సాధ్యమైనంత త్వరలో అనారోగ్యం నుంచి కోలుకుని, తిరిగి సాధారణ జీవితం ప్రారంభించాలని ఆకాంక్షించిన మంత్రి దంపతులు.

# నిరుపేదల ఆకలి తీర్చేందుకే

# అన్నా క్యాంటీన్లు.

### అన్న క్యాంటీన్లలో మెరుగైన నిర్వహణ ఉండాలి.

### నాణ్యమైన రుచికరమైన ఆహారం అందజేయాలి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 04:** తక్కువ ధరతో నిరుపేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

శుక్రవారం నంద్యాల జిల్లా ఆసుపత్రి వద్ద ఉన్న అన్నాక్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి ఆహారం ఏ సమయానికి వస్తుంది, ఎంతమందికి వస్తుంది, పారిశుద్ధ్య సిబ్బంది ఎంతమంది ఉన్నారని వివరాలను ఆరా తీశారు. ఆహారం సరిపడా వస్తోందా ఏమైనా తక్కువ వస్తుందా అన్న వివరాలను కూడా తెలుసుకున్నారు. అలాగే అక్కడ భోజనం చేస్తున్న వారితో ఏ పని మీద వచ్చారు, ఆహారం రుచికరంగా ఉందా, బాగుందా, లేదా, ఆహారం సరిపోతోందా అని ముఖాముఖి మాట్లాడారు. అనంతరం నిర్ణీత రుసుం రూ.5లు చెల్లించి కలెక్టర్ కూడా స్వయంగా భోజనాన్ని ఆరగించి ఆహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అన్న క్యాంటీన్ చుట్టూ పరిసరాలను పరిశీలించి మరింత మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. అనంతరం అక్కడికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తన అభిప్రాయాన్ని కూడా కలెక్టర్ నమోదు చేశారు. నిరుపేదలు, బయటి ప్రాంతాల నుంచి వచ్చిన వారు అన్న క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అన్న క్యాంటీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు కింద పడి చిన్నారి మృతి.






**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 04:** ఆళ్లగడ్డ లోని ఎం.వి నగర్లో శుక్రవారం సాయంత్రం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కీర్తన స్కూల్ లో నర్సరీ చదువుతున్న చిన్నారి హరిప్రియ (6) పాఠశాల బస్సు కిందపడి మరణించింది. ఈరోజే పాఠశాలకు వెళ్లిన చిన్నారి .. అదే రోజే బస్సు కిందపడి చివరి రోజుగా మారడం అందరినీ కంటతడి పెట్టించింది. ఘటన జరగగానే స్కూల్ బస్సు డ్రైవర్ పరారయ్యాడు. పట్టణ సీఐ యుగంధర్ ఎస్ ఐ లు నగీన, జయప్ప సంఘన చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 5 జులై 2025

# రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి అత్యాధునిక
# సాంకేతికతో రహదారి నిర్మాణం.!

**డానిష్ తారు రీన్‌ఫోర్సింగ్ ఫైబర్ ద్వారా మెరుగైన రోడ్ల నిర్మాణం.**

**రోడ్ల మన్నిక ఎక్కువ, నిర్వహణ భారం తక్కువ.**

**రాష్ట్ర రోడ్డు, భవనాల, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 04:** రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి అత్యాధునిక డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ సాంకేతికతో పైలట్ గా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలంలో ముదిగేడు %-% సంజామల మధ్య డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీతో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించ తలపెట్టిన 2 వరుసల రహదారి నిర్మాణ పనులను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవ్వలకొండ సమీపంలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ ప్లాంటును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ ను ప్లాంటులో వేసి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు.రహదారి నిర్మాణంలో తారు, అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్లు కలిపి బిటమిన్ తయారు చేసే టెక్నాలజీ, దాని నాణ్యతా ప్రమాణాల గురించి డెన్మార్క్ ప్రతినిధులు, ఆర్ %ం% బీ శాఖ ఉన్నతాధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.

ఈ సరికొత్త రహదారుల విధానానికి శ్రీకారం చుట్టడానికి నేడు సంజామల మండలం వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో తొలిసారి డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో రోడ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో నూతన సాంకేతిక వైపు అడుగులు వేస్తూ కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం మన రాష్ట్రం ముందుంటుందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న రహదారులకు ధీటుగా మన రాష్ట్రంలోని రహదారులను తీర్చిదిద్దాలని అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటి సారి బనగానపల్లె నియోజకవర్గంలో ముదిగేడు నుండి సంజామల వరకు అత్యాధునిక డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ సహకారంతో జిల్లాలో రహదారుల నిర్మాణాలకు నూతనంగా శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతంలో భారీ లారీలు కేవలం 10 నుండి 20 టన్నుల లోడ్ ను మాత్రమే తరలించే వారిని, అందుకు తగ్గటుగా రహదారులు నిర్మించడం వల్ల సుమారుగా 5 సం.లు మన్నిక వచ్చేలా రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు సిమెంటు, గ్రానైట్ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటవ్వడం వల్ల సుమారు 80 టన్నుల వరకు సరుకు రవాణా చేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా అంత బరువును తట్టుకోలేకపోవడంతో పాటు రహదారుల నిర్వహణ, నాణ్యత లేక గుంతలు పడటం జరుగుతుందన్నారు. గతంలో గ్యాంగ్ మెన్స్ సహకారంతో రహదారుల మరమ్మత్తులు చేసే వారమని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతికతను అనుసరిస్తూ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ అనుసరించడం జరిగిందన్నారు. ఈ డానిష్ తారు రీన్ఫోర్సింగ్ ఫైబర్ అనేది కొత్త రోడ్లలో లేదా ఇప్పటికే పగిలిన రోడ్ల పునరుద్ధరణలో తారు మిశ్రమాలను బలోపేతం చేయడానికి అరామిడ్, పాలియోలెఫిన్ ఫైబర్లతో రూపొందించబడిన అధిక తన్యత బలం కలిగిన సింథటిక్ ఫైబర్ మిశ్రమం కలిగి ఉంటుందన్నారు. ఈ రోడ్ల నిర్మాణం ద్వారా రోడ్ల మన్నిక, నాణ్యత పెరిగి వాటి నిర్వహణ భారం చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా రహదారుల్లో పగుళ్ల నిరోధించి బలమైన శాశ్వత రహదారులతో పాటు గుంతలు లేని మెరుగైన రోడ్లను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈ సాంకేతికత ద్వారా రోడ్ల ఎక్కువ సంవత్సరాలు మన్నిక, నాణ్యతతో ఉండి నిర్వహణ ఖర్చులను తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఫైబర్ మిశ్రమం సాధారణ తారు మిశ్రమం కంటే చాలా బలంగా ఉండి అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందన్నారు.

ఈ సాంకేతికత ద్వారా పనిని చేపట్టిన డెన్మార్క్ ప్రతినిధులు హిత్రో విమానాశ్రయం, దుబాయ్ మెట్రో స్టేషన్ లాంటి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో ఒక కిలో మీటర్ రహదారి నిర్మాణానికి 25 లక్షల ఖర్చుఅవ్వడంతో పాటు నిర్వహణకు కొంత మేర ఖర్చు అవ్వడం జరుగుతోందన్నారు. ప్రస్తుత డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ వినియోగం ద్వారా ఇంకొంత మేర అదనంగా ఖర్చు అయినా సుమారు పది సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చు ఉండకుండా మన్నిక ఉంటుందన్నారు. మన జిల్లాలో నల్ల రేగడి భూములు ఎక్కువగా ఉన్నందున భూమి క్రుంగే అవకాశం ఉంటుందని, ఈ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ ద్వారా ఆ సమస్య ఉండకుండా ఉంటుందన్నారు. ఈ ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత అందుకు తగిన నిర్వహణ, అందుకు అయ్యే వ్యయం గురించి ముఖ్యమంత్రి కి వివరించడం జరుగుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సూచనల మేరకు గుజరాత్, అస్సాం రాష్ట్రాలకు వెళ్లి రహదారి నిర్మాణలపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో పలు రహదారి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ డానిష్ ఆస్ఫాల్ట్ కంపెనీ వారి సొంత నిధులతో ట్రయల్ రన్ నిర్వహించడం జరుగుతుందని నాణ్యతను బట్టి మున్ముందు రహదారి నిర్వహణ పనులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

ఆర్ అండ్ బీ ఈఎన్సి రామచంద్ర మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రహదారులు మన్నికతో ఉండాలనే సదుద్దేశంతో నూతన సాంకేతికను అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంత్రి వారి సొంత నియోజకవర్గం నుండే ఈ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీ అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం దశ దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వేసిన రహదారులు ఖచ్చితంగా ఐదు సంవత్సరాల పాటు మన్నిక రావాలన్నారు. రహదారిలో జిఎస్బి, వెట్ మిక్స్, బిఎం, బిసి పొరలు వివిధ పొరలు ఉంటాయన్నారు. ఈ డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్స్ ను బిసి పొరలో చేర్చడం ద్వారా పది సంవత్సరాల వరకు మన్నిక వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ సాంకేతికతను వినియోగించడం ద్వారా రహదారుల్లో గుంతలు పడి ప్యాచ్ వర్క్ చేయాల్సి అవసరం ఉండదన్నారు. అదే విధంగా భారీ బరువు ఉన్న వాహనాలు వెళ్లిన కూడా రహదారి దెబ్బతినకుండా ఉండే విధంగా నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం అయితే రాష్ట్రంలో ఉన్న అన్ని రహదారుల నిర్మాణాలు కూడా ఇదే సాంకేతికతతో నిర్మించేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.డెన్మార్క్ సంస్థ ప్రతినిధి జోస్ సెబాస్టియన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతికతను ట్రయల్ రన్ నిర్వహించడానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే వివిధ యూరోపియన్ దేశాల్లో ఈ తరహా రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సాంకేతికతను వినియోగించడం ద్వారా రహదారి పగుళ్లు, గుంతలు నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సాంకేతికత విజయవంతం అవుతుందన్నారు.అంతకుముందు ముదిగేడు నుండి సంజామల వరకు డానిష్ ఆస్ఫాల్ట్ ఫైబర్ టెక్నాలజీతో నిర్మిస్తున్న రహదారి పనులను మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్డిబి సిఈ ఎంవిఆర్ వివేకానందరెడ్డి, ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఈ సుబ్బారాయుడు, డెన్మార్క్ సంస్థ ప్రతినిధులు మైఖేల్, డేవిడ్, జోస్ సెబాస్టియన్, ఆర్ అండ్ బీ, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీల అమలులో విఫలం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 04:** రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపిల తో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన పుస్తకాన్ని సిపిఎం పట్టణ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు విడుదల చేయడం జరిగింది.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ వైస్సార్సీపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నాశనం చేసిందని, టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని, ప్రతి వృద్ధునికి, వికలాంగులకు పింఛను వెయ్యి రూపాయలు పెంచుతామని, ఇప్పటికీ అమలుకు నోచుకోని వారందరికీ అమలయ్యేలా చూస్తామని, 50 ఏళ్ల వయసుగల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వర్గాల వారందరికీ పింఛను ఇస్తామని, నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని రానున్న ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, ప్రతి ఇంట్లో ఉన్న మహిళలందరికీ ఒక్కొక్కరికి 1500 రూపాయలు ప్రతినెలా చెల్లిస్తామని, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ని విడుదల చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన హామీల ను అమలు చేయడంలో ఘోరంగా విఫలం కూటమి ప్రభుత్వం చెందిందని పింఛన్ల విషయంలో వేయి రూపాయలు పెంచి పింఛన్లను ఏ విధంగా కోత విధించాలి అనే విధంగా షరతులను విధిస్తూ దాదాపు 30 లక్షలకు పైగా పింఛన్లను ఏరివేసే కార్యక్రమాన్ని రాబోయే కాలంలో చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేయడం సరైనది కాదని, నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి ఇవ్వకపోగా డీఎస్సీలో ఖాళీగా ఉన్న 40000 కుపైగా పోస్టులను భర్తీ చేయకుండా కేవలం 16 వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం జూన్ లోగా భర్తీ చేస్తామన్న హామీ నేటి వరకు నెరవేరడం లేదని 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలకు ఆసరాగా ఉన్న వాలంటీర్లను, ప్రభుత్వ వైన్ షాప్ లో పనిచేసేటువంటి ఉద్యోగులను, బియ్యం ఇంటింటికి చేరవేసే ఎన్ డి యు వాహనాల డ్రైవర్లను ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు 5 లక్షలకు పైగా ఉద్యోగాలను తొలగించి నిరుద్యోగాన్ని మరింత పెంచేలా చేసిందని ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పి నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేయడం లేదని అన్నారు ఈ హామీల అమలుకు నోచుకోకపోవడం వలన ప్రజలు కూటమి ప్రభుత్వంపై సంవత్సరం తిరగకముందే తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో ఉందని రాబోయే కాలంలో టిడిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని మళ్లీ ఈ కూటమి ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే
## మార్గదర్శిలను గుర్తించాలి.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 04:** జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్(పి4) ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యం అన్నారు. రాబోయే రోజులలో పి4 గేమ్ చేంజర్ అవుతుందని చెప్పారు. జిల్లాల్లో జీరో పావర్టి వారిని గుర్తించి పేదరికం నుంచి పైకి తీసుకురావాలని, ఇందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పి4 ముఖ్య ఉద్దేశంలో... బంగారు కుటుంబానికి హ్యాండ్ హోల్డింగ్, సరైన సమయంలో గైడెన్స్, సరైన సహాయం, స్కిల్ డెవలప్మెంట్ చేయడం లక్ష్యం. బంగారు కుటుంబాలను వృద్ధిలోకి తెచ్చే బాధ్యతను మార్గదర్శకులు తీసుకోవాలన్నారు. ఈ పవిత్రమైన లక్ష్యానికి అందరూ అంకితం కావాలని కోరారు. రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఫౌండేషన్ ద్వారా విద్యా ఆరోగ్యం జీవన ప్రమాణాల మెరుగు తదితరాలపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. 2029 మొదటి దశ లోపు జీరో పావర్టి నిర్మూలించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. సమాజం కోసం అందర్నీ భాగస్వాములు చేయాలని ఇది మనందరి బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం పి4 పథకాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు కలెక్టర్లు మంత్రులు,ఎమ్మెల్యేలతో సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జారీచేసిన సూచనలు మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పి4 పథకాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వేణుగోపాల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి.

**అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 04:** స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు. తెలుగు జాతి పౌరుషానికి మన్యం వీరుడు అల్లూరి ఒక ప్రత్యేకంగా నిలిచాడన్నారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులకు అండగా నిలిచి.. బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం, తెగువ, స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో రాము నాయక్, పర్యాటక అధికారి, అల్లూరి సీతారామరాజు పుస్తక రచయిత సురేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో మొహరం వేడుకల్లో పాల్గొన్న మంత్రులు ఫరూక్, బిసి.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 04:**
బనగానపల్లి పట్టణంలో మొహరం వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా ప్రారంభమైన నేపథ్యంలో.. నేటి రాత్రి పట్టణములో ఆస్థానంలో మొహర్రం వేడుకలకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డోన్ ఆర్డిఓ కెపి నరసింహులు, నంద్యాల జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబీహా పర్వీన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆస్థానంలో మొహరం వేడుకలకు .రూ 10 లక్షలు నిధులు కేటాయించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కి, మంత్రులకు నవాబ్ మీర్ ఫజిల్ అలీ ఖాన్.. కృతజ్ఞతలు తెలియజేసారు. బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఆస్థానం వరకు మైనార్టీలతో కలిసి పాదయాత్రగా వెళ్లి ఆస్థానము నందు నవాబు ఆహ్వానం మేరకు " పూల షేరా దట్టీ" నీ ఎన్ఎండి పరుఖ్ చేతుల మీదుగా సమర్పించారు. ప్రతి ఎటా సాంప్రదాయబద్ధంగా జరిగే కార్యక్రమానికి నవాబు వారసులు మీర్ ఫజిల్ అలీ ఖాన్ బంగారు పీర్లకు దట్టీలు కట్టి ఈ వేడుకలను సంప్రదాయం కొనసాగిస్తూ.. నవాబు వారసుల సోదరులతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సహచర మంత్రి పరుఖ్ ముస్లింలతో కలిపి ఆస్థానంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఆస్థానంలో జరిగే మొహరం వేడుకలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం తరపున రూపాయల 10 లక్షల సహాయం అందించమన్నారు.. ప్రతి ఏడాది ఈ ఆనవాయితీ కొనసాగాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారని అందుకు తాము సైతం సహకరిస్తామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.. రాష్ట్రంలోనే మొహరం వేడుకలు బనగానపల్లె పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.. గతంలో బీసీ జనార్దన్ రెడ్డి కోరిక మేరకు షాది ఖానా నిర్మాణానికి నిధులు కేటాయించమని.. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి షాదీ ఖానాను పూర్తి చేయడానికి సహకరిస్తామన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల, మహనీయుల, శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 04:** జూలై 4 న స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి మరియుశ్రీ స్వామి వివేకానంద వర్ధంతి మరియు జూలై 4 స్వాతంత్ర్య సమర యోధుడు మన భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యగారి వర్ధంతి మరియు రసాయనిక భౌతిక శాస్త్రవేత్త శ్రీమతి మేరీ క్యూరి వర్ధంతి సందర్భంగా
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్వాతంత్ర్యసమరయోధులు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి మరియు శ్రీ స్వామి వివేకానంద వర్ధంతి మరియు జూన్ 4 స్వాతంత్ర్య సమర యోధుడు మన భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యగారి వర్ధంతి మరియు రసాయనిక భౌతిక శాస్త్రవేత్త శ్రీమతి మేరీ క్యూరి వర్ధంతి ని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.
(1) భారత స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జూలై 4, 1897 జన్మించారు. ఈయన ఒక మహోజ్వల శక్తి. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్యం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు.ఆదివాసులతో కలిసి బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీ కొట్టాడు.కేవలం 27 ఏళ్ళ వయసులోనే 1924 మే 7 అల్లూరి సీతారామరాజు అమరవీరుడయ్యాడు.శ్రీ సీతారామరాజు మరణించినా అతడు రగిలించిన విప్లవాగ్ని చల్లారలేదు రా తమ్ముడూ! వీరుడు మరణింపడు. విప్లవానికి పరాజయం లేదు చిందిన వీరుని రక్తం చిరకాలము ప్రవహిస్తూ ఉంటుందని మన్యం వీరులు బ్రిటిష్ వారి పై యుద్ధం కొనసాగించారు.ఇలాంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.
(2) శ్రీ స్వామీ వివేకానంద జనవరి 12, 1863 న జన్మించారు.ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక మహానుభావులు.స్వామి వివేకానంద ఎన్నో దివ్య ప్రబోధాలను అందించారు. మన భారతదేశం లోరామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా మన భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే 1902 జూలై 4 మరణించాడు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా1984 లో ప్రకటించింది..ఇలాంటి మహనీయులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.
3) శ్రీ పింగళి వెంకయ్య ఆగష్టు 2, 1878 జన్మించారు.స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 19 ఏళ్ల వయసులో దేశభక్తితో దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బోయర్ యుద్ధంలో ఉత్సాహంగా పాల్గొన్నాడు. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీనికలిశాడు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. పింగళి వెంకయ్య భారత జాతీయోద్యమంలోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నాడు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం,ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించిన మహానుభావులు. శ్రీ పింగళి వెంకయ్య గారు జూలై 4, 1963 దివంగతులైనారు.ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.
4) శ్రీమతి మేరీ క్యూరీ, నవంబర్ 7, 1867 న మారియా స్మొడొస్క పోలండ్ రాజధాని నగరమైన వార్సాలో జన్మించింది. పారిస్‌లో ఈమె ఉన్నత విద్యను అభ్యసించి తన పరిశోధనలను ప్రారంభించింది. సార్బోన్‌లో గణితం, భౌతిక శాస్త్రము మరియు రసాయన శాస్త్రాలనుఅభ్యసించింది. భౌతిక, రసాయనిక శాస్త్రాలలో రెండు నోబెల్ బహుమతులు ఈమెకే లభించాయి. ఇప్పటికీ మరే శాస్త్రవేత్తకూ రెండు వేరువేరు వైజ్ఞానిక రంగాలలో నోబెల్ బహుమతులు లభించలేదు. రేడియో ధార్మికతలో ఈమె పరిశోధనలు ఆ విషయంలో తరువాతి శాస్త్రవేత్తలకు మార్గదర్శకాలయ్యాయి. సోర్‌బోన్‌లో ఈమె మొట్టమొదటి మహిళా ప్రొఫెసర్. ఈమె భర్త, సహ పరిశోధకుడైన పియరీ క్యూరీ తన నోబెల్ బహుమతిని ఈమెతో కలసి అందుకొన్నాడు. ఈమె కుమార్తె ఇరీన్ జూలియట్ క్యూరీ మరొక నోబెల్ బహుమతి గ్రహీత. ఇలా వీరి కుటుంబంలో ముగ్గురికి నోబెల్ బహుమతులు లభించాయి.మేరి క్యూరి జూలై 4, 1934 స్వర్గస్థులైనారు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ మంచి మంచి ప్రయోగాలు చేసి సమాజ సేవలో భాగస్వాములై సామాజిక బాధ్యతతో దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తాం

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆత్మీయ స్వాగతం పలికిన బంజారా కుటుంబ సభ్యులు.





**ఆంధ్రప్రగతి నంద్యాల రూరల్ జూలై 04:**
నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని అబా%శీ%డం తాండ (సుగాలి మెట్ట) నందు అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్ ఏర్పాటుచేసిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వం పట్ల ఆశీర్వాదం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. బంజారా ఆడబిడ్డలు సోదరులు చూపుతున్న అభిమానం, లబ్ధిదారుల ఆనందాన్ని చూసి మంత్రి ఫరూక్ సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మానిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించింది అన్నారు .. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యాన్ని గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతుల వద్దనుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ము చెల్లించి రైతుల అవసరాలను తీర్చినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన ధాన్యం సొమ్ము రూ. 1674 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించినట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్, ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు, మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 04:**
దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోర్టుగా చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ ఆహాయంలో పెట్టుబడిదారులకు గాయపడి సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని, దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ వేతనాలను 600 రూపాయలు ఇవ్వలని, కార్మికులు చేసే పోరాటానికి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు పలకడం జరిగిందని, ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.

# క్లస్టర్ యూనివర్సిటీ 4 సెమిస్టర్ పీజీ ఫలితాలు విడుదల

## వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు



**కర్నూలు జూలై 4ఆంధ్రప్రగతి**క్లస్టర్ యూనివర్సిటీ 4 సెమిస్టర్ పీజీ ఫలితాలు రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి. వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేశారు. పరీక్షలు ఏప్రిల్ 15 నుండి 19 వరకు నిర్వహించామని, మొత్తం 51 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51మంది విద్యార్థులు, ఉత్తీర్ణత సాధించారని క్లస్టర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కే నాగరాజ్ శెట్టి తెలిపారు. 100% శాతం యూనివర్సిటీ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సమావేశంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కే బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# మొహరం ను ప్రశాంతంగా జరుపుకోండి...

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ జూలై 4ఆంధ్రప్రగతి**
మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు.అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి మరియు జలధి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు.

# కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

## -అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ఘన నివాళులు ౹

## -అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా.



**కర్నూలు క్రైమ్ జూలై 4ఆంధ్రప్రగతి**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటం చేసి ప్రాణాలర్పించిన యోధుడు , బ్రిటీష్ వారితో పోరాటాలు చేసిన అల్లూరి సీతారామరాజు గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్, ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎఆర్ పోలీసులు ఉన్నారు.

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం!

జూలై 4ఆంధ్రప్రగతి



ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకుంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్దతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు.

ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

## విషం చిమ్ముతున్న దేశద్రోహులు

### సోషల్ మీడియా వేదికగా విద్రోహ ప్రచారం

### అలాంటి వాటిని మూసేసేందుకు కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ,జూలై 4ఆంధ్రప్రగతి




ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందని తెలుస్తోంది. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

--------------

## ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ



న్యూఢిల్లీ,జూలై 4ఆంధ్రప్రగతిజులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

## ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

### శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు కీలక నిర్ణయం

ప్రయాగ్‌రాజజూలై 4ఆంధ్రప్రగతి మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టేసింది. పూర్తి విచారణకు ముందు మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటించడం తుది తీర్పుపై ప్రభావం చూపిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఈ మసీదు వివాదాస్పద నిర్మాణమంటూ మహేందర్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ముస్లింలు రాత పూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ముస్లిం పక్షానికి భారీ ఊరట లభించినట్లయింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

## హిమాచల్‌లో వరదబీభత్సం

### భారీ వర్షాలకు 63మంది మృతి..పలవురు గల్లంతు

సిమ్లా,జూలై 4ఆంధ్రప్రగతి



హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో వేలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. నీరు, ఆహారం కొరత కూడా ఏర్పడింది.

## దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

### తొలి ప్రయత్నంగా మహిళా అధ్యక్షురాలు?

### ముందువరసలో నిర్మలా సీతారామన్,వానతీ శ్రీనివాసన్

న్యూఢిల్లీ,జూలై 4ఆంధ్రప్రగతి



సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెసి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు

ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# మహేశ్ సినిమా కోసం ఎదురుచూస్తున్న

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా సూపర్‌స్టార్ మహేశ్ బాబు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. తాను ఈ ఏడాది ఒక భారతీయ చిత్రంలో నటిస్తున్నట్లు ప్రియాంక చెప్పడంతో, మహేశ్ బాబుతో దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' గురించేనని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా ఓ కీలకపాత్రను పోషిస్తున్నారు.వివాహం తర్వాత హాలీవుడ్‌లో స్థిరపడిన ప్రియాంక చోప్రా, ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఇండియాను, ఇక్కడి సినిమాలను చాలా మిస్ అవుతున్నట్లు తెలిపారు. "ఈ సంవత్సరం నేను ఓ భారతీయ చిత్రంలో నటిస్తున్నాను. ఆ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారతీయ ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమ ఎంతో విలువైనది" అని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం 'ఎస్ఎస్ఎంబీ29' షూటింగ్ దశలో ఉంది. అటవీ నేపథ్యంలో సాగే ఈ అడ్వెంచర్ థ్రిల్లర్‌ను రాజమౌళి భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరికొత్త లుక్‌తో, మునుపెన్నడూ చూడని పాత్రలో అలరించనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక ఇదే ఇంటర్వ్యూలో, తనకు ఊహ తెలిశాక థియేటర్‌లో చూసిన మొదటి సినిమా మణిరత్నం 'బొంబాయి' అని, ఆ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

# ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి విషమం.. ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రభాస్!





సినీ నటుడు ఫిష్ వెంకట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వేళ, ఆయనకు అండగా నిలిచేందుకు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ముందుకొచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకట్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభాస్ బృందం హామీ ఇచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు కాస్త ఊరట చెందారు. కొంతకాలంగా ఫిష్ వెంకట్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయనను బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆయన రెండు కిడ్నీలు విఫలమైనట్లు, గత నాలుగేళ్లుగా డయాలసిస్‌పైనే జీవిస్తున్నట్లు ఆయన కుమార్తె స్రవంతి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం వెంకట్ పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని ఆమె తెలిపారు. ఇందుకు సుమారు రూ. 50 లక్షలు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఆమె మీడియా ద్వారా వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న హీరో ప్రభాస్ బృందం వెంటనే స్పందించింది. ప్రభాస్ అసిస్టెంట్ తమకు ఫోన్ చేశారని, "కిడ్నీ ఇచ్చే దాతను సిద్ధం చేసుకోండి, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు మొత్తం మేం చూసుకుంటాం" అని హామీ ఇచ్చారని స్రవంతి మీడియాకు వెల్లడించారు. ప్రభాస్ చూపిన ఉదారతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తమ కుటుంబం కిడ్నీ దాత కోసం అన్వేషిస్తోందని స్రవంతి చెప్పారు. "నాన్న బ్లడ్ గ్రూప్‌తో నా రక్తం గ్రూప్ మ్యాచ్ కాలేదు. నాన్న తమ్ముడి గ్రూప్ మ్యాచ్ అయినా, ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉండటంతో వైద్యులు వద్దన్నారు. దీంతో దాతల కోసం పలు సంస్థలను సంప్రదిస్తున్నాం" అని ఆమె వివరించారు. ఆది, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, డీజే టిల్లులి వంటి అనేక చిత్రాల్లో ఫిష్ వెంకట్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే.

# భారీ రేటుకు డ్యూడ్ డిజిటల్ రైట్స్




షార్ట్ ఫిల్మ్స్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన ప్రదీప్ రంగనాథన్ ఆ తర్వాత డైరెక్టర్ గా, హీరోగా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తో దూసుకెళ్తున్న ప్రదీప్ స్వీయ దర్శకత్వంలో చేసిన లవ్ టుడే సినిమాతో మంచి హిట్ ను అందుకున్నారు. ఆ తర్వాత డ్రాగన్ సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో చాలా బాగా పాపులరయ్యారు. డ్రాగన్ సినిమాతో రూ.100 కోట్ల క్లబ్ లో చేరిన ప్రదీప్ రంగనాథన్ ఆ సక్సెస్ ఇచ్చిన జోష్ లో వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే ప్రస్తుతం ప్రదీప్ రెండు సినిమాలు చేస్తున్నారు. అందులో ఒకటి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కాగా రెండోది డ్యూడ్ అనే యూత్ ఫుల్ సినిమా. స్టార్ డైరెక్టర్ సుధా కొంగర వద్ద అసిస్టెంట్ గా వర్క్ చేసిన కీర్తీశ్వరన్ డ్యూడ్ తో డైరెక్టర్ గా మారుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రేమలు ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. డ్యూడ్ మూవీలో సీనియర్ హీరో శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ రైట్స్ గురించి సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. డ్యూడ్ సినిమా రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయని అంటున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ డ్యూడ్ సినిమా డిజిటల్ హక్కులను ఏకంగా రూ.25 కోట్లకు కొనుగోలు చేసిందని సమాచారం. డ్యూడ్ సినిమా హక్కులు ఈ రేంజ్ రేటుకు అమ్ముడు పోవడానికి కారణం ప్రదీప్ కు ఉన్న వరుస హిట్లతో పాటూ, అతనికి ఉన్న ఫాలోయింగేనని అంతా భావిస్తున్నారు. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుస హిట్లతో దూసుకెళ్తున్న ప్రదీప్ కు ఈ సినిమా ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'హరిహర వీరమల్లు'.. 24 గంటల్లోనే ఆల్ టైమ్ రికార్డు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు ముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ నెల 24న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో గురువారం విడుదల చేసిన ఈ చిత్ర ట్రైలర్, యూట్యూబ్‌లో సరికొత్త రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 24 గంటల్లోనే ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ స్పందన లభించింది. ఒక్క తెలుగు వెర్షన్ ట్రైలరే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, టాలీవుడ్‌లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇక అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 24 గంటల్లోనే 61.7 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టినట్లు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక రికార్డు మాత్రమే కాదని, భవిష్యత్తులో రాబోయే సినిమాలకు ఒక హెచ్చరిక అని కూడా చిత్రబృందం పేర్కొంది. చారిత్రక కథాంశంతో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. మొదట ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.




# అక్కడ గెలిచిన మానుషి ఇక్కడ ఓటమి



ఇండియన్ ముద్దుగుమ్మలు అంతా కోరుకునే అందాల తార కిరీటంను హర్యానా రాష్ట్రంకు చెందిన మానుషి చిల్లర్ 2017లో దక్కించుకుంది. ఫెమినా మిస్ ఇండియా 2017 పోటీల్లో హర్యానా రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన మానుషి చిల్లర్ అదే ఏడాది మిస్ ఇండియా వరల్డ్ 2017 టైటిల్‌ను గెలుచుకుంది. ఇండియాకు 17 ఏళ్ల తర్వాత మిస్ వరల్డ్ కిరీటాన్ని అందించిన ముద్దుగుమ్మగా మానుషి చిల్లర్ నిలిచింది. ఈ అరుదైన గౌరవం, అందాల కిరీటం దక్కించుకున్న ఆరవ భారతీయురాలుగా మానుషి చరిత్రలో నిలిచింది. సాధారణంగా అందాల పోటీల్లో విజయం సాధించిన వారు ఎక్కువగా సినిమాల్లో అడుగు పెడుతూ ఉంటారు, చాలా మంది అదే విధంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. మానుషి సైతం బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అందాల కిరీటం వచ్చిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని మానుషి చిల్లర్ సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వడం జరిగింది. 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ అనే పౌరాణిక సినిమాలో మానుషి నటించింది. తక్కువ సమయంలోనే మానుషికి హీరోయిన్‌గా మంచి గుర్తింపు లభించింది. మానుషి హీరోయిన్‌గా మొదటి ప్రయత్నం విఫలం అయింది. మానుషి చిల్లర్ మొదటి సినిమా అట్టర్ ఫ్లాప్ కావడంతో మళ్లీ ఆఫర్లు వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ మానుషి చిల్లర్‌కి అదృష్టం కలిసి వచ్చింది. ఆ వెంటనే ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ అనే సినిమాలో నటించింది. ఆ సినిమా సైతం ఈమెకు ఆశించిన స్థాయిలో హిట్ తెచ్చి పెట్టలేదు.



# బ్యాంక్ స్కామ్ కేసు.. ఈడీ విచారణ ఎదుర్కొన్న నిర్మాత అల్లు అరవింద్



తెలుగు సినీ పరిశ్రమలో సంచలనం రేగింది. ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారించారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో ఆయనను సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించి, వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఈ పరిణామం టాలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్యకాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రుణ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడారని ఈడీ గుర్తించింది. మొదట సీబీఐ కేసు నమోదు చేయగా, ఆ తర్వాత మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థలకు మధ్య కొన్ని అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ లావాదేవీలపై స్పష్టత కోరుతూ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి హాజరైన అల్లు అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. విచారణ ఇంకా పూర్తికానందున, వచ్చే వారం మరోసారి తమ ఎదుట హాజరుకావాలని ఈడీ అధికారులు ఆయనకు సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామకృష్ణ గ్రూప్ యజమానులు వి. రాఘవేంద్ర, వి. రవి కుమార్‌లతో అల్లు అరవింద్‌కు ఉన్న సంబంధాలపై కూడా ఈడీ ఆరా తీస్తోంది.